సంక్రాంతి సంబురం

- ముగ్గులతో మురిసిన ముంగిళ్లు
- ఉత్సాహంగా ఎడ్లబండ్ల ఊరేగింపు
- గాలిపటాలు ఎగురవేసి చిన్నారుల కేరింతలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మహదేవునిపేటలో గొర్రెలకు బండికట్టి ఊరేగిస్తున్న గ్రామస్తులు

నాగర్‌కర్నూల్ : శ్రీపురంలో ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

పంజుగులలో బండ్ల ఊరేగింపు

నాగర్‌కర్నూల్ జనవరి 16 : మండలంలోని శ్రీపురంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగనాయకస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. శ్రీపురం, బొందలపల్లి గ్రామాల నుంచి రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు, జేసీబీలతో తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

అమ్రాబాద్ మండలంలో..

అమ్రాబాద్, జనవరి 16 : సంక్రాంతి పర్వదినాన్ని సోమవారం అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ముంగిళ్లలో వేసిన రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు గాలిపటాలు ఎగరవేశారు.

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్, జనవరి 16 : సంక్రాంతి సంబురాలు పల్లెపల్లెనా ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కుడికిళ్లలో చెన్నకేశవ ఆలయంలో జెడ్పీటీసీ భాగ్యమ్మ, సర్పంచ్ జ్యోతిరామ్, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రావు, బంగారయ్య, గురువయ్య పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలు నిర్వహించారు. కొల్లాపూర్‌లో కోదండరామస్వామి ఉత్సహ విగ్రహాలను ఎడ్లబండిపై ఊరేగించారు. కొల్లాపూర్ మాజీ ఎంపీపీ సుధారాణి రత్న మాచినేనిపల్లిలో సంక్రాంతి పండుగ సంబురాల్లో భాగంగా దివంగత బీఆర్ఎస్ నాయకుడు రత్నప్రభాకర్‌రెడ్డి స్మారకార్థం క్రికెట్ పోటీల విజేతలకు బహుతులను ప్రదానం చేశారు.

కోడేరు మండలంలో..

కోడేరు, జనవరి 16 : కోడేరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం బండలాగుడు పోటీలను నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. నర్సాయపల్లిలో మహిళలకు ముగ్గులు, వాటీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, జనవరి 16 : మండలంలోని పాలెం, మమ్మాయిపల్లి, వట్టెం తదితర గ్రామాల్లోని వేంకటేశ్వర, శివాలయం, రామాలయాల్లో పూజలు చేశారు. ఎద్దులబండ్లు, ట్రాక్టర్లు, జీపులు వంటివి డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించి ఆలయాల వద్ద ప్రదర్శనలు చేశారు. మహదేవునిపేటలో గొర్రెలతో బండి కట్టి ఊరేగించారు.

తాడూరు మండలంలో..

తాడూరు, జనవరి 16 : మండలంలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఎడ్లబండ్లు, మోటార్ సైకిళ్లు ఇతర వాహనాలతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, జనవరి 16 : తిమ్మాజిపేట, ఆవంచ, ఇప్పలపల్లి, మరికల్ గ్రామాల్లోబండ్లు, ట్రాక్టర్లు తిప్పారు. అప్పాజిపల్లిలో నర్సన్నగుట్టపై లక్ష్మీనరసింహ్మ స్వామి దర్శనానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సామూహిక సత్యనారాయణ వృతాలు నిర్వహించారు. అనంతరం ఉద్దాలసేవ చేపట్టారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి/రూరల్, జనవరి 16 : కల్వకుర్తి నియోజకవర్గంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. పండుగను పురస్కరించుకుని ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. పాడి పంటలతో తమ జీవితాలు గొప్పగా సాగిపోవాలని కోరుతూ పాలు పొంగించి వేడుకలు నిర్వహించారు. కల్వకుర్తి మండలం తాండ్రలో సోమవారం బండిషిడేను నిర్వహించారు. మంగళవారం బండ్ల బోనాలు చేపట్టారు. కల్వకుర్తి, గుండూర్, పంజుగుల గ్రామాల్లో బండ్ల బోనాలు నిర్వహించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హాజరై గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ముకురాల, తాండ్ర, వెంకటాపూర్,ఎల్లికట్ట, రఘుపతిపేట గ్రామాల్లో రైతులు తమ ఎడ్ల బండ్లు , ట్రాక్టర్లను అలంకరించి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి గ్రామంలో ఊరేగించారు.

బహుమతులు ప్రదానం

వెల్దండ, జనవరి 16: మండలంలోని కొట్ర గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు, రాచూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రవీందర్‌రావు, నాగరాజుగౌడ్, మల్లేశ్, కడారి రవీందర్, ప్రేమ్‌కుమార్‌గౌడ్, గోకమల్ల రాజు, సురేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ: జనవరి 16 : మండలంలోని బొమ్మరాజుపల్లిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

కైలాస వాహనంపై ఊరేగింపు

శ్రీశైలం, జనవరి 16 : శ్రీశైల క్షేత్రంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తుంచారు. సంస్కృతీ సాంప్రదాయాలకు అద్దంపట్టే సంక్రాంతి కనుమ పండుగకు బసవన్నకు ప్రత్యేక పూజలు చేసి ఉత్సవంలో స్వామి, అమ్మవార్లకు నందివాహన సేవ, కైలాస వాహన సేవలు నిర్వహించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. ఆలయ దక్షిణమాడవీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో స్థానిక మహిళలతోపాటు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం చెంచుల ఆరాధ్య దైవమైన ఆది దంపతులకు వైభవంగా కళ్యాణం జరిపించారు. మంగళవారం ఉదయం కనుమ పండుగ పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలోని గోకులంలో శాస్త్రోక్తంగా గోపూజలు చేశారు.

బహుమతులు ప్రదానం..

బల్మూరు, జనవరి 16 : మండలంలోని అనంతవరం, పొలిశెట్టిపల్లి, మహదేవుపూర్‌లో సంక్రాంతి సందర్భంగా క్రికెట్, కోలాటం, ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. మంగళవారం గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.

కొల్లాపూర్ : కుడికిళ్లలో బండలాగుడు పోటీలు..

ఇండ్ల ముందు ముగ్గులు వేస్తున్న యువతులు

అమ్రాబాద్ : ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న మహిళ

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

పెద్దకారుపాములలో బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెద్దకొత్తపల్లి, జనవరి 16 : మండలంలోని పెద్దకారుపాముల, పెద్దకొత్తపల్లిలో బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీనియర్ నాయకులు సీఆర్ జగదీశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రైతులను ఉత్సహపరిచేందుకు బండలాగుడు పోటీలు దోహదపడుతయన్నారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ, సర్పంచులు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ విష్ణు, నరసింహ్మ, ఉపసర్పంచ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు

- చెంచు, గిరిజనుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి
- వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని నరేంద్రమోదీ

వర్చువల్ ద్వారా ప్రసంగిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ

అచ్చంపేట, జనవరి 16 : పేదల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్) కింద లక్ష మంది లబ్ధిదారులకు గ్రామీణ గృహ నిర్మాణ పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్(పీఎంఏవై-జీ) మొదటి విడత నిధులు రూ.540కోట్లను ప్రధాని మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాలలో వర్చువల్ పద్ధతిలో వివిధ రాష్ట్రాల గిరిజనులు, చెంచులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. వంటగ్యాస్ కనెక్షన్లు, విద్యుత్, తాగుచినీరు, గృహ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకున్న వారి జీవితాల్లో వచ్చిన సానుకూల మార్పులపై లబ్ధిదారులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పదేండ్ల పాలనను పేదల సంక్షేమానికి అంకితం చేసిందన్నారు. గత దశాబ్దంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ పథకాల బడ్జెట్ ఐదు రెట్లు పెరిగిందన్నారు. గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు రెండున్నర రెట్లు పెరిగాయని తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం గతంలో 90గా ఉన్న ఏకలవ్య మోడల్ స్కూళ్లను 500కు పైగా నిర్మించేందుకు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. సుమారు రూ.24వేల కోట్ల బడ్జెట్‌తో పీఎం-జన్‌మన్ తొమ్మిది మంత్రిత్వ శాఖల ద్వారా 11 కీలక చర్యలపై దృష్టి సారించిందన్నారు. సురక్షితమైన గృహ నిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, మెరుగైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, విద్యుత్, రహదారి, టెలికాం, కనెక్టివిటీ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడం బలహీనమైన గిరిజనులను మెరుగుపర్చిన వారమవుతామన్నారు. అలాగే స్థిరమైన జీవనోపాధి అవకాశాలు అందించాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. పీఎం-జన్‌మన్ పథకానికి మార్గదర్శకం వహించిన దేశపు మొట్టమొదటి గిరిజన మహిళా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఉదయ్‌కుమార్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ జిల్లాలోని 1,100 మంది చెంచులబ్ధిదారులకు నూతన ఆధార్‌కార్డులు, కిసాన్ క్రెడిట్‌కార్డులు, అంగన్‌వాడీ కేంద్రం, సంచార వైద్య వాహనాన్ని ప్రారంభించారు. కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 88 చెంచుగూడాల్లో 3,500 మంది చెంచులు ఉన్నారని, లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించినట్లు తెలిపారు. సమావేశంలో జన్‌మన్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి, ఐటీడీఏ మేనేజర్ జాఫర్ హూస్సేన్, డీఆర్‌డీఏ నర్సింగరావు, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, ఐసీడీఎస్ పీడీ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెంచు యువతకు ఉపాధి శిక్షణ

అమ్రాబాద్, జనవరి 16 : విద్యావంతులై, అర్హత కలిగిన చెంచు యువతకు స్వయం ఉపాధి కోసం శిక్షణ అందిస్తామని అడిషనల్ కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం పదరలో నిర్మాణం చేపడుతున్న అంగన్వాడీ భవనాన్ని, చెంచు కాలనీని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు పరిశీలించి వెంటనే బిల్లులు చెల్లించేందుకు సంబంధిత ఏఈకి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చెంచులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యావంతులైన చెంచు యువతకు ఉచిత భోజనం, వసతితో స్వయం ఉపాధి శిక్షణను అందిస్తామని, అర్హత కలిగిన వారి జాబితాను సిద్ధం చేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. 1994లో ప్రభుత్వం ద్వారా చెంచు కుటుంబానికి రెండెకరాల భూమి గత తాసీల్దార్ ఇచ్చారని, పట్టాలు అందించి మా భూములు కాపాడాలని చెంచులు కోరారు. ఇందుకు అడిషనల్ కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి చెంచు రైతులకు అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, డీఎల్పీవో వెంకటయ్య, ఎంపీవో నరసింహులు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 16 : అంబేడ్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు యూనివర్సిటీ ప్రత్యేక అవకాశం కల్పించిందని సమన్వయకర్త శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్, డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు, ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన అంబేడ్కర్ సాంస్కృతిక డిగ్రీలో ప్రవేశం పొందవచ్చన్నారు. ఈనెల 31వ తేదీ వరకు గడువు ఉందన్నారు. డిగ్రీ ద్వితీయ సంవత్సరం, తృతీయ సంవత్సరం విద్యార్థులు సెమిస్టర్ ఫీజును ఈనెల 17వ తేదీ వరకు చెల్లించాలన్నారు. వివరాలకు 7382929779 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రేపటి నుంచి వట్టెంలో అధ్యయనోత్సవాలు

బిజినేపల్లి, జనవరి 16 : మండలంలోని వట్టెం అడ్డగట్టుపై వెలిసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు అధ్యయనోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక సభ్యులు ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥
9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

హస్తకళా ప్రదర్శన ప్రారంభం

దుస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 16 : మండలంలోని గన్యాగులలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మంగళవారం విజేతలకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పట్టణంలోని లహరి గార్డెన్‌లో చేనేత హస్తకళా ప్రదర్శనను ప్రారంభించారు.

ఆలయాల వద్ద రాజకీయం తగదు

ఉప్పునుంతల, జనవరి 16 : మండలంలోని పెద్దాపూర్‌లో సోమవారం నిర్వహించిన చెన్నకేశవస్వామి జాతరకు హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ కోలాటాల వద్ద కాంగ్రెస్ పార్టీ డీజే పాటలను వేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు మంగళవారం ప్రకటనలో విమర్శించారు.

తనయుడి చేతిలో తండ్రి హతం

కల్వకుర్తి రూరల్, జనవరి 16 : తాగిన మైకంలో తనయుడి చేతిలో తండ్రి హత్యకు గురైన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో చోటు చేసుకున్నది. కల్వకుర్తి ఎస్సై రమేశ్ కథనం మేరకు.. పంజుగుల గ్రామానికి చెందిన వీరయ్య (65)కు, ఆయన కుమారుడు వెంకటయ్యకు మంగళవారం గొడవ జరిగింది. అయితే, మద్యం మత్తులో ఉన్న వెంకటయ్య తన తండ్రి కడుపులో కత్తితో దాడి చేశాడు. గమనించిన కుటుంబస భ్యులు, స్థానికులు వీరయ్యను కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

మూడు ఇండ్లలో చోరీలు

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 16 : జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ రోడ్డులో గల నాలుగు ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి కథనం ప్రకారం.. తాడూరు వ్యవసాయాధికారి సాయిరమేశ్ ఇంట్లో 8తులాల వెండి, రూ.8వేల నగదు, పాలెం అగ్రికల్చర్ కార్యాలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న వారి ఇంట్లో నగదు, వస్తువులను అపహరించారన్నారు. అదేవిధంగా బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

పండుగపూట విషాదం

బల్మూరు జనవరి 16 : పండుగపూట ప్రమాదవశాత్తు జేసీబీ కింద పడి యువకుడు మృతిచెందిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డికథనం ప్రకారం.. మండలంలోని జినుకుంటలో సంక్రాంతి సందర్భంగా స్థానిక ఈదమ్మ గుడి వద్ద ఎడ్లబండ్లు, వాహనాలతో ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ క్రమంలో మధు(30)అనే యువకుడు ప్రమాదవశాత్తు జేసీబీ కిందపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవంలో పాలొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అచ్చంపేట రూరల్, జనవరి 16 : శ్రీశైల ఉత్తర ద్వారంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం దిగువ కొండ మహేశ్వరంలో మంగళవారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, సతీమణి అనురాధ పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, ప్రధాన అర్చకుడు వీరయ్యశాస్త్రి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

ఉప్పునుంతల, జనవరి 16 : మండలంలోని పెద్దాపూర్‌లో సోమవారం చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు.

గోదాదేవి రంగనాయకస్వామి..

నాగర్‌కర్నూల్ జనవరి 16 : జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో కొలువైన సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకస్వామి కల్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయ అర్చకుడు వరదరాజన్ అయ్యంగార్ ఆధ్వర్యంలో 18మంది దంపతులతో కల్యాణోత్సవం చేపట్టారు. అనంతరం 500మంది భక్తులకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. బూర్గుల మహతి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అర్చకులు గోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు, మురళీమోహనాచార్యులు, పద్మావతి, అన్నదాన కమిటీ సభ్యులు రవీందర్, మల్లేశ్, యాదగిరి, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఈదమ్మ, మాందాత ఉత్సవాలు

వెల్దండ, జనవరి 16: మండలంలోని చెర్కూర్ గ్రామంలో సోమ,మంగళవారాల్లో ఈదమ్మ,మాందాత ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవతీ రాజశేఖర్ గొర్రెను పూజించి బండి షిడేను ప్రారంభించారు. మంగళవారం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి పోచమ్మ,ఈదమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, గ్రామపెద్దలు నాయకులు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కాకతీయ శాసనాలను కాపాడుకోవాలి

కొల్లాపూర్, జనవరి 16 : పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలులో కాకతీయ గణపతి దేవుడి కాలపు శాసనాన్ని కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కల్వకోలు కోటేశ్వరస్వామి ఆలయం పక్కనున్న క్రీ.శ. 13వ శతాబ్దనాటి శాసనం మట్టిలో కూరుకుపోయిందని అన్నారు. కాకతీయుల వంశవృక్షాన్ని, ప్రోలరాజు విజయాలను, గణపతి దేవుడి సామంతుడైన చెరకు బోల్లయరెడ్డి జమ్మలూరుపురం కలువకొలనుగా పిలవబడిన కల్వకోలు కట్టడానికి రువ సీమకు అధిపతి అన్న వివరాలు ఉన్నాయని తెలిపారు. క్రీ.శ. 1321 నాటి ప్రతాపరుద్రుని శాసనం, మట్టి కోటను కాపాడుకోవాలన్నారు.

ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

అమ్రాబాద్, జనవరి 16 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ నేతలే చింపారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, సీసీ పుటేజీ పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం వారు కోరారు.

ఉత్సాహంగా ఎడ్లబండ్ల పోటీలు

ఉప్పునుంతలతల, జనవరి 16 : మండలంలోని పెనిమిళ్లలో సంకాంత్రి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎడ్లబండి పోటీలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనంతరెడ్డి, శ్రీనివాస్ రాథోడ్, సత్యనారాయణ, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

ఊర్కొండ, జనవరి 16: మండల కేంద్రంలో మంగళవారం ఇంటింటికీ అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేశారు. ముందుగా భ్రమరాంబ ఆలయంలో అర్చకులు జంగం మహేశ్, ప్రవీణ్ అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి సంకీర్తణల మధ్య గ్రామంలో ఊరేగుతూ ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంల్లో మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు, వెంకట్‌నర్సి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

జాతర ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

అచ్చంపేట రూరల్, జనవరి 16 : మండలంలోని రంగాపూర్, దర్గాతండా గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలను మంగళవారం అచ్చంపేట డీఎల్‌పీవో వెంకటయ్య పరిశీలించారు. జాతరకు తరలివచ్చే భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 60మంది తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసి తాగునీరు, పారిశుద్ధ్య ఇతర పనులు చేపడుతున్నామన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు ఏఈ ఆంజనేమయులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధు, పంచాయతీ కార్యదర్శులు విష్ణు, శివకార్తిక్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

లింగాల, జనవరి 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2013-14 సంవత్సరం విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు.

ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు